RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 340 - పేజీలు : 8- వెల : రూ : 3- మంగళవారం 30 , ఏప్రిల్ 2024

## హై లైట్స్

### సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు నేటితో గడువు ముగిసింది.




హైదరాబాద్ వాస్తవ తెలంగాణ : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు నేటితో గడువు ముగిసింది. మెదక్ ఎంపీ నియోజకవర్గంలో అత్యధికంగా 53 మంది, అత్యల్పంగా ఆదిలాబాద్ నియోజకవర్గంలో 13 మంది బరిలో ఉన్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అన్ని నియోజకవర్గాల్లో కలిపి 625 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల సంఖ్య1. ఆదిలాబాద్(ఎస్టీ) - 132. పెద్దపల్లి(ఎస్సీ) - 4
3. కరీంనగర్ - 334. నిజామాబాద్ - 325. జహీరాబాద్ - 26-6. మెదక్ - 537. మల్కాజ్‌గిరి - 378. సికింద్రాబాద్ - 46
9. హైదరాబాద్ - 3810. చేవెళ్ల - 46-11. మహబూబ్‌నగర్ - 3512. నాగర్‌కర్నూల్(ఎస్సీ) 2113. నల్లగొండ - 3114. భువనగిరి - 51-15. వరంగల్(ఎస్సీ) - 4816. మహబూబాబాద్(ఎస్టీ) -2517. ఖమ్మం %- 41

## వీధి కుక్కల దాడిలో గాయాలపాలైన మరో బాలుడు..



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : వీధి కుక్కల దాడిలో 4ఏళ్ల బాలుడు తీవ్రంగా గాయపడిన సంఘటన ముసారాంబాగ్, లక్ష్మీనగర్ కాలనీలో శని వారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత బాలుడి తల్లి దండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురం జిల్లా కదిరి మండలం, వీరేపల్లిపేట గ్రామానికి చెందిన సాయి కుమార్, అలేఖ్య దంపతులకు ఇద్దరు కుమారులు. ఉపాధి కోసం నగరానికి వచ్చి ముసారాంబాగ్?లోని లక్ష్మీనగర్ కాలనీ శ్రీనిధి నిలయంలో వాచ్ మెన్ గా పనిచేస్తున్నారు. తమ కొడుకు ఉజ్వల్ కుమార్ (4) శనివారం రాత్రి అపార్ట్?మెంట్ గేటును పట్టుకుని ఆడుకుంటున్నాడు. బాలుడిపై ఐదు వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయని చెబుతున్నారు.ఒక కుక్క బాలుడి ముఖంపై దాడి చేయగా, మరో కుక్క కాలు పట్టుకుని బయటికి లాకెళ్లేందుకు ప్రయత్నించింది. భయాందోళనకు గురైన బాలుడు బిగ్గరగా ఏడ్చాడు. దీంతో తల్లి అలేఖ్య ఇంట్లో నుంచి పరిగెత్తుకుని వచ్చి వీధి కుక్కలను తరిమేసింది. అప్పటికే బాలుడి ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తల్లిదండ్రులు బాలుడిని నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు గాయాలను పరీక్షించి మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలపడంతో ఇంటికి తీసుకువచ్చారు. వీధి కుక్కల సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదంటున్నారు స్థానికులు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరుతున్నారు.

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



### ఇదిగో అసలు

# నిదర్శనం - కేసీఆర్



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ :తెలంగాణలో ఓవైపు లోక్ సభ ఎన్నికల జోరు నడుస్తుంటే.. మరోవైపు కరువు రక్కసి కూడా మెల్లగా కోరలు చాస్తోంది. ఎండలు దంచికొడుతుంటే.. కరెంట్ కోతలు, నీటి కష్టాలతో జనం అల్లాడిపోతున్నారు. ఇప్పటికే.. రాష్ట్రవ్యాప్తంగా సాగు నీటి కొరతతో పంటలు ఎండిపోయి రైతులు రోడ్డెక్కారు. ఇప్పుడు తాగు నీటి కొరత కూడా ఏర్పడటంతో తాగేందుకు నీళ్లు లేక జనాలు అల్లాడిపోతున్నారు. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో ఈ నీటి కొరత.. తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. ఈ నీటి కష్టాలు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చేరటంతో విద్యార్థులు ఆందోళనకు దిగి.. యాజమన్యంపై ఒత్తిడి తీసుకొచ్చారు.అయితే.. వెయ్యి మంది వరకు ఉన్న హాస్టల్‌కు కేవలం ఒక్క ట్యాంకర్ తీసుకొచ్చి చేతులు దులుపుకుందామనుకుంటే.. విద్యార్థులు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన చేయగా.. మొత్తానికే చేతులెత్తేశారు. నీళ్లు లేని కారణంగా.. మే 1వ తేదీ నుంచి హాస్టళ్లు, మెస్సులు మూసేయాలని ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులు ఇప్పుడు రాష్ట్రంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఈ నోటీసులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కూడా.. ట్విట్టర్ వేదికగా స్పందించారు.రాష్ట్రంలో విద్యుత్, సాగు, తాగునీటి సరఫరాపై గత 4 నెలలుగా తెలంగాణ ప్రజలను సీఎం, డిప్యూటీ సీఎం తప్పుదోవ పట్టిస్తున్నారన్నారని కేసీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో విద్యుత్, తాగు, సాగునీటి ఎద్దడి ఉన్న మాట వాస్తవమన్నారు. ఎక్కడా విద్యుత్ కోతలు, నీటి కొరత లేదంటూ ప్రభుత్వం చెప్తున్న మాటలు పూర్తిగా అబద్ధమని.. అందుకు ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ నోటీసులే నిదర్శనమన్నారు. ఈ మేరకు కేసీఆర్ ట్వీట్ చేశారు. ట్వీట్‌తో పాటు.. యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసుతో పాటు ఆందోళన చేస్తున్న విద్యార్థుల వీడియోను కూడా కేసీఆర్ షేర్ చేసుకున్నారు.ఇప్పటికే.. నీటి ఎద్దడితో పంటలు ఎండిపోయాయని రైతులు రోడ్డెక్కగా.. కేసీఆర్ స్పందించి పొలం బాట పేరుతో అన్నదాతలను పరామర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కృత్రిమ కరువు సృష్టించిందని దుయ్యబట్టారు. తాము అధికారం నుంచి దిగిపోయిన వెంటనే బటన్ బంద్ చేసినట్లుగా విద్యుత్ కోతలు మొదలయ్యాయంటూ.. తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ట్విట్టర్‌లో అడుగుపెట్టిన కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వమే లక్ష్యంగా వరుస ట్వీట్లు చేస్తున్నారు.తొలిరోజే.. “తెలంగాణలో చాలా చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. మహబూబ్ నగర్ పర్యటనలో ఉండగా భోజనం చేస్తున్నంతసేపట్లో రెండు సార్లు కరెంటు పోయింది. కానీ ప్రతి రోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది..? రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి” అంటూ ట్వీట్ చేశారు.

### కాంగ్రెస్ ఉన్నంతకాలం ఆ విషయంలో

# ఎవరూ వేలుపెట్టలేరు..

### మంత్రి పొన్నం




హైదరాబాద్ -వాస్తవ తెలంగాణ :జూన్ 2 తర్వాత హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యల్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కొట్టిపారేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలోనే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాలన్న డిమాండ్ వచ్చిందని.. అయితే దీనికి సోనియా గాంధీ అంగీకరించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం హైదరాబాద్‌లో ఎవరు వేలు పెట్టినా చూస్తూ ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారం కేటీఆర్ మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రగల్చాలని చూస్తున్నారని ఆరోపించారు పొన్నం.

### చంద్రబాబును నమ్మడం అంటే

# కొండచిలువ నోట్లో తలపెట్టడమే

### జగన్



అమరావతి -వాస్తవ తెలంగాణ :వైసీపీకి ఓటేస్తే పథకాలు కొనసాగుతాయి.. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపేనన్నారు సీఎం జగన్. చంద్రబాబు పార్టీలతో జతకడితే.. తాను మాత్రం ప్రజలతోనే పొత్తు పెట్టుకున్నానని కామెంట్ చేశారు. చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ మోసపోవడమే అన్నారు జగన్.సిద్ధం.. మేమంతా సిద్ధం బస్సుయాత్రల తర్వాత మలివిడత ప్రచారం మొదలుపెట్టిన సీఎం జగన్.. ఇవాళ మూడు చోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా అనకాపల్లిజిల్లా చోడవరం నియోజకవర్గంలోని కొత్తూరు జంక్షన్ దగ్గర జరిగిన సభలో పాల్గొన్న జగన్.. చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. ప్రజలు చంద్రబాబును నమ్మడం అంటే.. కొండచిలువ నోట్లో తలపెట్టడమేనన్నారు. చంద్రబాబును నమ్మితే అంతా గోవిందా..గోవిందా అంటూ జనంలో జోష్ పెంచారు సీఎం జగన్.రానున్న ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేవి మాత్రమే కాదని, వచ్చే ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలన్నారు. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని.. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే మాత్రం పథకాలకు ముగింపేనన్నారు. కోనసీమ జిల్లా అంబాజీపేటలో జరిగిన బహిరంగ సభలో కూటమి కుట్రలపై ధ్వజమెత్తారు సీఎం జగన్. జగన్ ఒక్కడిని ఓడించడానికి కూటమి పేరుతో చంద్రబాబు మళ్లీ కుట్రలు చేసేందుకు వస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో హీరో ఎవరో%ా%విలన్ ఎవరో గుర్తించి ప్రజలు ఓటు వేయాలని కోరారు జగన్.ఈ ఎన్నికల్లో మరోసారి వైసీపీ ప్రభంజనం తప్పదన్నారు సీఎం జగన్. 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తుందని.. ఎక్కడా తగ్గేదేలే అన్నారాయన. గుంటూరు జిల్లా పొన్నూరులో జరిగిన సభలోనూ కూటమిని కౌరవసైన్యంతో పోల్చుతూ ఫైరయ్యారు జగన్. రెండు వారాల్లో కురుక్షేత్ర యద్ధం జరగబోతోందన్నారు. 58 నెలలు ఈ బచ్చా చేసిన పనులను 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు జగన్.

# నేడు తెలంగాణ పదో తరగతి ఫలితాలు.




హైదరాబాద్, వాస్తవ తెలంగాణ లో తరగతి పరీక్షల ఫలితాల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విద్యార్థులకు అలర్ట్. పదో తరగతి ఫలితాలను విడుదల చేసేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. ఏప్రిల్ 30 (మంగళవారం)వ తేదీన ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో సెక్రటరీ బుర్రా వెంకటేశం టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటన కూడా వెలువరించింది. టెన్త్ ఫలితాల ప్రకటన వెబ్‌సైట్‌లో ఫలితాలను నేరుగా ఒక్క క్లిక్‌తో చెక్ చేసుకోవచ్చు.

### 14 సీట్లు గెలిచేందుకు

# కష్టపడుదాం..

### పార్టీ కేడర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి



హైదరాబాద్, వాస్తవ తెలంగాణ : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అతి పెద్ద పార్టీగా అవతరిస్తుందని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. తాజాగా న్యూస్ 24 చానెల్ సర్వే వివరాలు వెల్లడి అయ్యాయి. ఈ సర్వేలో బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి, అతి పెద్ద పార్టీగా అవతరించబోతుందని తేలినట్లు ఆ న్యూస్ చానెల్ ప్రకటించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బడా భాయ్ మోదీ.. ఛోటా భాయ్ రేవంత్ మధ్య తెలంగాణలో తీవ్ర గందరగోళం నెలకొందని న్యూస్ 24 సర్వే వెల్లడించినట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని అంచనా వేస్తున్నారు. న్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం బీఆర్ఎస్‌కు 8 సీట్లు వస్తాయని తేలింది. అయితే ఈ 8 సీట్ల నుంచి 13, 14 గెలిచేందుకు కష్టపడుదాం అని పార్టీ కేడర్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారున్యూస్ 24 చానెల్ సర్వే ప్రకారం.. బీఆర్ఎస్‌కు 8, కాంగ్రెస్‌కు 2, బీజేపీకి 6, ఎంఐఎం ఒక స్థానంలో గెలుపొందే అవకాశం ఉందని తెలిపింది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని న్యూస్ 24 చానెల్ చెప్పింది. అదే జరిగింది.

# ఈటల రాజేందర్ గెలుపు కోసం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రచారం




రామంతపూర్, ఏప్రిల్ 29 ( వాస్తవ తెలంగాణ ): పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలకృష్ణ నగర్, రామంతపూర్ డివిజన్, 265 బూతు పరిధిలో బూత్ అధ్యక్షుడు పదిగం బాలాజీ, కోఆర్డినేటర్ నాగేష్ ల ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉంటే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, అలాగే మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఏ ఓటర్ ను కలిసిన ప్రతి ఒక్కరూ దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఈటెల రాజేందర్ ని తప్పకుండా గెలిపిస్తామని తెలియజేశారు. ప్రచార



కార్యక్రమంలో మహిళలు మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగ గౌడ్, అంబటి భాగ్యలక్ష్మి, అరుణ, వీణ, ప్రేమలత, శారద, సుధారాణి, తదితర మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయండి రాగిడి ని గెలిపించండి:కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్




చిలుకా నగర్, ఏప్రిల్ 29 ( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్లోని న్యూ రామ్ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, బీరప్ప గడ్డ లో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి కేసిఆర్ ని బలపరచాలని డివిజన్ అధ్యక్షు కార్యదర్శుల తో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటికి కరపత్రం ఇస్తూ ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరూ కరపత్రం తీసుకున్న వెంటనే గత ఎలక్షన్లు కేసీఆర్ కారు గుర్తుకే ఓటు వేసామని ఈసారి కూడా కారు గుర్తుకే ఓటు వేసి కెసిఆర్ ని బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించుకుంటామని ఎంతో ఆనందంతో చెబుతున్నారు. గత ఎన్నికలలో ఆచరణకు సాధ్యం కానీ హామీలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ , బిజెపి ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు ఈ ఎలక్షన్లు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



వచ్చిన తర్వాత మంచి నీటికి ఎన్నో ఇబ్బందులు అవుతున్నాయని, మెయింటెనెన్స్ పేరుతో తరచుగా కరెంటు కట్ చేస్తున్నారని, బిజెపి పరిపాలనలో ఎవరికి ఏమి ఒరిగింది లేదని ప్రజలే కరపత్రం ఇచ్చిన వెంటనే చెబుతున్నారని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు సీనియర్ నాయకులు ఉద్యమకారులు మహిళ నాయకురాలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోదండరాం మద్దతు కోరిన మహేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, ఏప్రిల్ 29( వాస్తవ తెలంగాణ ): ప్రొఫెసర్ కోదండరాం తో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ,లు మర్యాదపూర్వకంగా కలిశారు.మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతు తెలియజేయవలసిందిగా కోదండరాం ని కోరారు.కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతును ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం ప్రకటించారు. సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం తన వంతు కృషి చేయడంతో పాటు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని కాంగ్రెస్ నాయకులకు వారు హామీ ఇచ్చారు

# ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం




## -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఏప్రిల్ 29 (వాస్తవ తెలంగాణ):మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు బైరీ నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి గూడ లో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రుద్దీన్, డివిజన్ అధ్యక్షులు సుడుగు



మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ , సోషల్ మీడియా అధ్యక్షుడు బైరీ భాస్కర్ గౌడ్, మహిళ నాయకులు సరోజ, సుజాత,

# ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో ఉప్పల్ యువగర్జన సభ విజయవంతం




రామంతపూర్, ఏప్రిల్ 29( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ లో ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఉప్పల్ యువగర్జన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త కాపు శివసేన రెడ్డి , మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి,పట్నం రినీష్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో యువజన కాంగ్రెస్ నాయకులు సత్తా ఏంటో చూపిద్దామని , రాబోయే కాలంలో యువకులకు కాంగ్రెస్ పార్టీలో మంచి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలలో పాల్గొని మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపులో యువజన కాంగ్రెస్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్తకు రేవంత్ రెడ్డి ఏ కష్టం వచ్చినా ఏ నష్టం వచ్చినా కంటికి రెప్పలా యువజన కాంగ్రెస్ ని కాపాడుకుంటానని తెలియజేయడం జరిగింది. యువజన



కాంగ్రెస్ నాయకులు ఉరకలెత్తే ఉత్సాహంతో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి, యూత్ కాంగ్రెస్ నాయకులు ,అరుణ్ టీం పాల్గొన్నారు.


# ఈటల రాజేందర్ గెలుపు కోసం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రచారం






రామంతపూర్, ఏప్రిల్ 29 ( వాస్తవ తెలంగాణ ): పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలకృష్ణ నగర్, రామంతపూర్ డివిజన్, 265 బూతు పరిధిలో బూత్ అధ్యక్షుడు పదిగం బాలాజీ, కోఆర్డినేటర్ నాగేష్ ల ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉంటే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, అలాగే మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఏ ఓటర్ ను కలిసిన ప్రతి ఒక్కరూ దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఈటెల రాజేందర్ ని తప్పకుండా గెలిపిస్తామని తెలియజేశారు. ప్రచార కార్యక్రమంలో మహిళలు మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగ గౌడ్, అంబటి భాగ్యలక్ష్మి, అరుణ, వీణ, ప్రేమలత, శారద, సుధారాణి, తదితర మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయండి రాగిడి ని గెలిపించండి:కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్






చిలుకా నగర్, ఏప్రిల్ 29 ( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్లోని న్యూ రామ్ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, బీరప్ప గడ్డ లో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి కేసిఆర్ ని బలపరచాలని డివిజన్ అధ్యక్షు కార్యదర్శుల తో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటింటికి కరపత్రం ఇస్తూ ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరూ కరపత్రం తీసుకున్న వెంటనే గత ఎలక్షన్లు కేసీఆర్ కారు గుర్తుకే ఓటు వేసామని ఈసారి కూడా కారు గుర్తుకే ఓటు వేసి కెసిఆర్ ని బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించుకుంటామని ఎంతో ఆనందంతో చెబుతున్నారు. గత ఎన్నికలలో ఆచరణకు సాధ్యం కానీ హామీలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ , బిజెపి ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు ఈ ఎలక్షన్లు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచి నీటికి ఎన్నో ఇబ్బందులు అవుతున్నాయని, మెయింటెనెన్స్ పేరుతో తరచుగా కరెంటు కట్ చేస్తున్నారని, బిజెపి పరిపాలనలో ఎవరికి ఏమి ఒరిగింది లేదని ప్రజలే కరపత్రం ఇచ్చిన వెంటనే చెబుతున్నారని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు సీనియర్ నాయకులు ఉ





ద్యమకారులు మహిళ నాయకురాలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# రామంతపూర్ లో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని రెడ్డి ప్రచారం



## -మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో

రామంతపూర్, ఏప్రిల్ 29 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు వారి సతీమణి రాగిడి రజినీ, మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంద్రానగర్ మెట్ల గల్లి నుంచి ప్రగతి నగర వరకు ఇంటింటి ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు ,సురం శంకర్,బొసాని పవన్,డాన్ శ్రీను,శంకర్ అన్న , , మద్దూరి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,ధనుంజయ్ గౌడ్,సాగర్,రవి ,చేగురి శ్రీను,ఆనంద్ యదవ్ ,టోనీ ,అపీల్ శ్రీనివాస్,రామచంద్ర చారి , గోపి చారీ ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి , సంధ్య ,జానకి,స్వప్నా ,రాధమ్మ ,కుర్న లక్ష్మి,మంజుల,విజయలక్ష్మి , భాగ్య ,సబితా,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీకి రాజీనామా చేసిన ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి ఎర్రం శ్రీనివాస్



ఉప్పల్, ఏప్రిల్ 29( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ సర్కిల్ సిపిఎం పార్టీ కార్యదర్శి ఎర్రం శ్రీనివాస్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ నాయకులు ఎర్రం శ్రీనివాస్ 2004 సంవత్సరం నుండి పార్టీకి పనిచేస్తూ పార్టీ సహకారంతో అంచలంచెలుగా ఎదిగిన నాయకుడు పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి గా, జిల్లా కమిటీ లో బాధ్యతలు చేపట్టి ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకవర్గాలను ఎండగట్టి ప్రజా పోరాటాల ద్వారా అనేక సమస్యలను పరిష్కరించి మండల ప్రాథమిక పాఠశాల ఇందిరా నగర్ స్కూల్ ను నిర్మాణం జరిగేంతవరకు పోరాటాలు నిర్వహించి స్కూల్ బిల్డింగ్ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించారు. 2004 నుండి2024 వరకు జరిగిన ప్రజా పోరాటాల్లో నాకు సహకరించిన ప్రజలకు, పార్టీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ నాయకులకు ధన్యవాదములు తెలియజేస్తూ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాజీనామా చేస్తున్నట్లు ఎర్రం శ్రీనివాస్ ప్రకటించారు .

# గీతము క్యాన్సర్ పై పరిశోధనా ప్రాజెక్టు





పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:రేడియోథెరపీ రెసిస్టెంట్ బ్రెస్ట్ క్యాన్సర్ స్టెమ్ సెల్స్లో ఫెర్రిటీనోఫాగి, ఐరన్ మెటబాలిజం యొక్క శక్తివంతమైన నియంత్రణలను లక్ష్యంగా చేసుకునే పరిశోధనా ప్రాజెక్టును గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి కేటాయించినట్టు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.భారత ప్రభుత్వం, అణుశక్తి విభాగం (డీఏఈ)లోని బోర్డ్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ న్యూక్లియర్ సైన్సెస్ (బీఆర్ఎన్ఎస్) దీనికోసం రూ.33 లక్షలను మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు.గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, లైఫ్ సైన్సెస్ (జియోకెమిస్ట్రీ) విభాగంలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శాంతి లతా పాండ్రంగి ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలిగా (పీఐ) పనిచేస్తా-రన్నారు. అదే విభాగంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ కుమార సంధారి సహ సరిశోధకుడిగా (కోపేఐ)గా వ్యవహరిస్తారని తెలిపారు.రొమ్ము క్యాన్సర్ చికిత్సలో సవాళ్లను ఎదు-ర్కోవడంలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో వారు పరిశోధించనున్నారని, దానికోసం ప్రభుత్వం నుంచి నిధులు సాధించిన డాక్టర్ శాంతి లత, డాక్టర్ రామ్ కుమార్లను వీసీ అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి







**-ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్, ఏప్రిల్ 29 ( వాస్తవ తెలంగాణ ):** మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. సోమవారం ఉప్పల్‌లోని సాయిబాబా కాలనీలో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం పరమే-శ్వర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో బజార్ జగనాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి,ఈగ అంజన్న,తుమ్మల దేవి రెడ్డి లింగంపల్లి రామకృష్ణ,సుంకు శేఖర్ రెడ్డి,వర్కల మధన్ గౌడ్, గొరిగె నగేష్,గొరిగె మహేష్,రామ్ రెడ్డి, సిలివేరు ప్రేమ్,కుమార్, మహంకాళి రాజు,గొరిగె జాంగీర్,జనగాం రామకృష్ణ,వెంకటేష్ సెట్,అన్వార్ భాయ్,ఆల్వాల భాస్కర్, అలుగుల అనీల్ కుమార్ ఈగ రాజేష్,సింగారం శ్రీశైలం,గుమిడెల్లి కృష్ణ, ముదిగొండ రవి, భూత్కూర్ రాజు,పన్ బాలయ్య, సుబ్బా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చిన్న,గూడూరు మధుసూదన్ రెడ్డి, నవీన్, నర్సింహా రెడ్డి,సాయి, మీనపల్లి కిషోర్, హరి యాదవ్, గుమిడెల్లి కిషోర్, రవి, గిరి, మంద సుమన్ రెడ్డి, మాశెట్టి రాఘవేంద్ర గుప్తా, ఆఫ్జల్, సారంగా రాజు, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, జిత్తు రెడ్డి, బాబు,కన్నమైన నరేష్ ,రేణుక ,కవిత ,పీరంభి ,అనిత ,రుతమ ,సుశీల , మమతా, సుష్మ, స్వరూప, సుష్మిత, నాని, పీరంబీ,తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

-నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో 29 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, మరియు 25 స్టాటిక్ సర్వేలెన్స్ బృందాల ఏర్పాటు: రాచకొండ సీపీ తరుణ్ జోషి



ఉప్పల్, ఏప్రిల్ 29( వాస్తవ తెలంగాణ ): ఎన్నికల నిబంధనల మీద రాచకొండ ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం, రెవెన్యూ అధికారులు , ఇతర సిబ్బంది పనితీరును రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి సమీక్షించారు మరో రెండు వారాల్లో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమ విధుల్లో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం సభ్యులు కేసుల నమోదులో, సెక్షన్ల అమలుతీరులో తీసుకోవలసిన చట్టపరమైన జాగ్రత్తలు, చేయవలసిన పనులు, మరియు చేయకూడని పనుల గురించి ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి సీపీ ఆఫీసులో వీడియో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్నికల ప్రక్రియలో జరిగే వాహన తనిఖీల్లో భాగంగా తీసుకోవలసిన చట్టపరమైన జాగ్రత్తలు మరియు వివిధ నేరాల మీద నమోదు చేయవలసిన కేసులకు సంబంధించిన విధనాల మీద సిబ్బంది అవగాహనను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో 29 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, మరియు 25 స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం లు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది తమకు కేటాయించిన విధులను అలసత్వం లేకుండా నిర్వర్తించాలని ఆదేశించారు. సి- విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను రిటర్నింగ్ అధికారికి పంపించాలని, పరిష్కారానికి వంద నిమిషాల సమయం మాత్రమే ఉంటుందని గుర్తు చేశారు. అన్నిరకాల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు, రాజకీయ పార్టీల ర్యాలీలు, బహిరంగ సభలు లేదా వారు చేసే ఇతర ప్రధాన ఖర్చులను వీడియో సర్వైలెన్స్ టీమ్ సహాయంతో వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. వీడియో సర్వేలెన్స్ బృందాలు కూడా విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, వారు అందుబాటులో లేని సమ-యంలో సిబ్బంది తమ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లను ఉపయోగించి కూడా వీడియోలు రికార్డు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం పంపిణీ, లంచం లేదా సంఘ వ్యతిరేక శక్తుల కదలికలు లేదా ఆయుధాలు మరియు ప్రేలుడు పదార్థాల తరలింపు వంటి ఫిర్యాదులు వచ్చినప్పుడు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు వెంటనే నేరస్థలానికి చేరుకోవాలని ఆదేశించారు. ఏదైనా నేరం జరుగుతున్నట్టు వచ్చే ఫిర్యాదు జరిగే చోటికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు త్వరగా చేరుకోలేని పక్షంలో తక్షణమే స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ కు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీలు మరియు ఇతర విధుల్లో ప్రజలతో దురుసుగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. తమ రోజు వారీ పనితీరును ప్రతి రోజూ సంబంధిత ఉన్నతాధికారికి పంపించాలని ఆదేశించారు. వాహనాల తనిఖీ సమయంలో మహిళా సిబ్బంది మాత్రమే మహిళలను తనిఖీ చేయాలని, వాహనాల తనిఖీలో భాగంగా ఆర్టీసీ బస్సులను కూడా తనిఖీ చేయాలని, కార్లు, బైకులు, ప్రైవేటు ప్రయా-ణికుల బస్సులు, ఇతర వాహనాలను అన్నిటినీ తనిఖీ చేయాలని, నిబంధనలు పాటించని వారి మీద సరైన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదులో మరియు విచారణలో ఎటువంటి అలసత్వం, పక్షపాతం ప్రదర్శించకూడదని కమిషనర్ హెచ్చరించారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారి సమక్షంలో సీజ్ చేయాలని సూచించారు. యాభై వేల పరిమితికి మించి తరలిస్తున్న అక్రమ నగదును ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసి, సదరు వ్యక్తుల వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఉద్దేశంతో తరలిస్తున్న పదివేల రూపాయల పరిమితికి మించిన బహుమతులు, చీరలు, క్రికెట్ కిట్ల వంటి ఆట వస్తువులను ఇతర నిషేధిత వస్తువులను సీజ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటామని, విధుల్లో అలసత్వం ప్రదర్శించే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాటిల్ సంగ్రామ్ సింగ్ గణపత్రావ్ , ఎలక్షన్ సెల్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసిపి నరేందర్ గౌడ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.





# సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా

బాపట్ల జిల్లా ,బాపట్ల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఎన్నికలకు అవసరమైన సిబ్బంది నియామకం పూర్తి చేశాం జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలతో కలుపుకొని మొత్తం 104 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారుజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నాం ఎన్నికల రోజు సుమారు 3500 మంది పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాము జిల్లాలో ఇప్పటి వరకు రూ.4,77,00,000/- విలువ గల నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చెయ్యడం జరిగింది ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలి ప్రజలను ప్రలోభాలకు గాని, భయభ్రాంతులకు గాని గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ ముగియడంతో బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆర్.ఓ. ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. రంజిత్ భాష, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఏప్రిల్ 29న సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ల తుది జాబితాను, బరిలో ఉండే అభ్యర్థుల పేర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విడుదల చేశారు.





బాపట్ల జిల్లాలో 6,29,794 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,841 మంది మహిళ ఓటర్లు, 81 మంది ఇతర ఓటర్లు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. జిల్లాలో మొత్తంగా 12,91,716 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలతో కలుపుకొని మొత్తం 104 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. మే 13వ తేదీన ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 337 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక మైనవిగా గుర్తించామన్నారు. మొత్తంగా 68శాతం పోలింగ్ కేంద్రాలలో అంటే 1,030 పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ, వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను నియమిస్తామన్నారు. అలాగే సంతనూతలపాడు నియోజకవర్గంలోని 128 పోలింగ్ కేంద్రాలలోనూ పై విధానాన్ని అమలు చేస్తామన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో డిస్పాచ్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ లు ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. ఎన్నికలకు అవ-సరమైన సిబ్బంది నియామకం పూర్తి చేశామన్నారు. వారికి మొదటి దశ శిక్షణ పూర్తి కాగా, మరోసారి మే నెల ప్రారంభంలోనే శిక్షణ ఇస్తామన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన హోమ్ ఓటింగ్ కొరకు దివ్యాంగులు, 85 సంవత్సరాలు దాటిన వారి నుంచి 955 దరఖాస్తులు అందాయన్నారు. విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు వినియోగించుకోవడానికి ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉన్న వారికి బాపట్ల జిల్లా కేంద్రంలోనే ఓటు వేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. అత్యవసర సేవలలో ఉన్నవారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నంగాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పగటి ఉష్ణోగ్రత అధికంగా నమోదవుతున్నందున ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద షామ్యాన, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దివ్యాంగుల కొరకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికలు సజావుగా సాగడానికి మీడియా, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలీస్ శాఖ నుండి అన్ని ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. బాపట్ల జిల్లాలో మొత్తం 1510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 337 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భారీ స్థాయిలో పోలీస్ బలగాలను మోహరించడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక గ్రామాలలో ముందు నుండే కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకున్నామని, ఆ గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ అధికారులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆ గ్రామాలలో ఉన్న పాత నేరస్తులు, అల్లర్లు సృష్టించడానికి అవకాశం ఉన్న వారిని బైండోవర్ చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు తరచూ ఆ గ్రామాలను సందర్శిస్తూ ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా వారి ఓటు హక్కు వినియోగించుకునేవిధంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన (లేదా) ప్రలోభాలకు గురి చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత నేరస్తులను, రౌడీలను, అల్లర్లు సృష్టించడానికి అవకాశం ఉన్న మొత్తం 10,287 మందిని ఇప్పటి వరకు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. మద్యం, నగదు, మాదకద్రవ్యాలు, ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే బహుమతులు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పరిధిలో మొత్తం 18 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాటిలో 9 చెక్ పోస్ట్ లు జిల్లా సరిహద్దులలో, 9 చెక్ పోస్ట్ లు జిల్లా అంతర్గతంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చెక్ పోస్ట్ లలో మూడు షిఫ్ట్ లలో 24 గంటల పాటు నిరంతరాయంగా వాహన తనిఖీలు నిర్వహించేందుకు తగిన సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా 18 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 29 ఏమ్.సీ.సీ బృందాలు ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా చర్యలు తీసుకునేందుకు నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘించినందుకు ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి త్వరలోనే పై కేసులలోని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మే 13న జరగనున్న ఎన్నికలకు సుమారు 3500 మంది పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1500 మంది పోలీసులు బలగాలు ఉన్నాయన్నారు. కేంద్రం నుంచి 1000 మంది సాయుధ బలగాలను, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి పోలీసు బలగాలు వస్తాయన్నారు. ఒకరోజు ముందుగానే పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం లతో పోలింగ్ అధికారులు వెళతారు కనుక వారికి సాయుధ బలగాలతో ఎస్కార్ట్ ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందని వారు కూడా ఈవీఎం లతో పాటు ఎస్కార్ట్ గా వెళతారని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం సుమారు రూ.4,77,00,000/- విలువ గల నగదు, వస్తువులు, అక్రమ మద్యం మొదలగునవి సీజ్ చేయడం జరిగిందన్నారు. వీటిలో స-మారు రూ.1,40,00,000/- నగదు, రూ.40,90,807/- విలువ గల 24627 లీటర్ల అక్రమ మద్యం, సుమారు రూ.2,64,00,000/- విలువ గల వాహనాలు, రూ.6,00,000/- విలువ గల 96 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 3,17,000/- విలువ గల 4.229 కేజీ ల వెండి ఆభరణాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

# ఉదయగిరి ఓటర్లు 2,41,677. ఆర్వో వెల్లడి




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించి నూతనంగా ఓటర్లు 2,41,677. గా ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో 2,38,571. ఓటర్లు ఉండగా మరణాలు వలసలు పోగా నూతనంగా 9.106. ఓట్లు నమోదు కావడంతో మె-ంత్తం ఓటర్లు 2,41,677, ఉన్నారన్నారు నియోజకవర్గంలో 85 సంవత్సరాలు పైబడిన వారు1411. అంగవైకల్యం కలిగిన4557. ఓటర్లు ఉన్నారన్నారు

# తూర్పు పల్లి పంచాయతీలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం



చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : చేజర్ల మండలంలోని తూర్పుపల్లి పంచాయతీలో చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కొన్ని సిద్దుల నాయుడు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సిరాజుద్దీన్, ఆధ్వర్యంలో టిడిపి నాయకులు తూర్పుపల్లి పంచాయతీ రెడ్డివారికండ్రికలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్.సిరాజుద్దీన్ మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గానికి ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా శాసనసభకు పోటీ చేస్తున్న ఆనం రామనారాయణ రెడ్డి,ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేసశామని సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించామని,ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికి ఉండాలంటే, అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావాలంటే, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అలాగే దేశం మొత్తం ఒక రాజ్యాంగం అమలవుతుంటే ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం జగన్ రెడ్డి రాజ్యాంగం అమలవుతుందని, ప్రజాస్వామ్యం కొరకు ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. చేజర్ల మండల టిడిపి సీనియర్ నాయకుడు కొమ్మి సిద్దుల నాయుడు మాట్లాడుతూ ఆనం రామనారాయణ రెడ్డి రాజకీయాలలో చాలా అనుభవం ఉన్నవారిని గతంలో ఆత్మకూరు నియోజకవర్గంను చాలా అభివృద్ధి చేశారని, ఈసారి గెలిపించుకుంటే ఎక్కువ నిధులను తెచ్చి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని తన సోదరుడు కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఆత్మకూరు నియోజకవర్గానికి రెండుసార్లు శా-సనసభ సభ్యునిగా గెలిచి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, తమ సోదరులందరూ ఆనం రామనారాయణ రెడ్డి విజయానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, చేజర్ల మండల టిడిపి సీనియర్ నాయకులు కొమ్మి సిద్దుల నాయుడు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.సిరాజుద్దీన్, వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు,జయంతుల నాయుడు, ఎంపీటీసీ మస్తాన్, కొట్టాల వెంకటేశ్వర్లు నాయుడు,అంకినపల్లి పెంచలరెడ్డి,లెక్కల రామిరెడ్డి,శ్రీధర్, అనంతనేని పెంచలయ్య, హజరత్,డొంకల మల్లికార్జున,జనసేన మండల అధ్యక్షుడు అనిల్ రాయల్,టిడిపి నాయకులు,కార్యకర్తలు, జన సైనికులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీలో నిలిచిన 9 మంది అభ్యర్థులు: నామినేషన్ వేసినది మె-ంత్తము 31 మంది కాగా చివరికి నిలిచినది 9 మంది





సూళ్లూరుపేట అర్బన్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం సోమవారం సులూరుపేట తాసిల్దార్ ఆఫీస్ లో సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్ చంద్ర ముని, ఒక ప్రకటనలో తెలిపినారు. సులూరుపేట నియోజకవర్గంలో నామినేషన్లు ఉపసంహరణ ఘటం ముగి శా క చివరికి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్నటువంటి అభ్యర్థులు జాబితాని విడుదల చేయడం జరిగింది సూళ్లూరుపేట నియోజకవర్గం గాను మొత్తము 31 మంది అభ్యర్థులు నామినేషన్లు చేయగా అందులో నామినేషన్లు పరిశీలన ప్రక్రియ ముగిసి చివరికి పోటీలో నిలబడినటువంటి అభ్యర్థులు 9 మంది మిగిలార. వీరిలో చివరి వరకు పోరాడి విజయం సాధించేది ఎవరన్న విషయం జూన్ నెల నాలుగో తేదీ వరకు వేచి చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. బరిలో నిలిచి గెలిచేది వేచి చూద్దాం. పోటీలో ఉన్న అభ్యర్థుల: 1.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి,కిలివేటి సంజీవయ్య. 2 భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నుండి చందనమూడి శివ. 3 .బహుజన సమాజ్ పార్టీ నుండి తప్పని రమణయ్య. 4. తెలుగుదేశం పార్టీ నుండి నెలవల విజయశ్రీ. 5. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుండి కందటి రజనీకాంత్. 6. సమాజ్వాది పార్టీ నుండి బిగువు శ్రీనివాసులు, పోటీలో ఉండగ, స్వతంత్ర అభ్యర్థులుగా, మరో ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు1. విడి గుంట అరుణ2. బురకాల లీల మోహన్3. తీయండి రాఘవులు అనే ముగ్గురు అభ్యర్థులు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉండగా. చివరికి సులూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం 9 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

# చేజర్ల లో టిడిపి కార్యకర్తలు వైసిపిలో కి చేరిక



చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : మండల కేంద్రమైన చేజర్ల గ్రామానికి చెందిన ఆరేద్దుల శ్రీహరి, ఆరేద్దుల లక్ష్మయ్య, ఆరేద్దుల వెంకటేశ్వర్లు, తిరుపతి బాబుల్లా , ఆత్మకూరు చిరంజీవి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, తూమాటి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సొంత గూటికి చేరారు. ఆదివారం రాత్రి ఉలవపల్లి ఎన్నికల ప్రచారంలో ఉన్న వీరికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కండువాలు వేశారు. చేజర్ల గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆదివారం రాత్రి మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో యువనేత తూమాటి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీలో చేరారు. వైసీపీలో చేరిన వారిలో బత్తల వెంకటేశ్వర్లు, ఆత్మకూరు జయ, నిప్పట్లపల్లి పురుషోత్తం, ఆత్మకూరు నారాయణ, తదితరులు ఉన్నారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి తూమాటి వంశీకృష్ణారెడ్డి, చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వంగవరగు దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఉడుతా పుల్లయ్య యాదవ్, ఓర్సు నరసింహులు, వైఎస్ఆర్సిపిఎస్సి సెల్ నాయకులు, ఆత్మకూరు వీరాస్వామి, ఆత్మకూరు పోలయ్య, ఆత్మకూరు అనూర, ఆదాము తదితరులు ఉన్నారు.

# చేజర్ల మండలంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

**మెనిఫెస్టోతో అన్ని వర్గాలకు లబ్ది**
**సీయం జగన్ తోనే సంక్షేమం కొనసాగింపు**
**రాష్ట్రాన్ని అన్ని వర్గాల్లో నెం.1స్థానంలో నిలుపుతారు**
**మేకపాటి విక్రంరెడ్డి**

చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మరింత లబ్ది చేకూరే విధంగా మెనిఫెస్టోను విడుదల చేశారని, దీని ద్వారా సంక్షేమం మరింతగా అభివృద్ధిగా అందుతుందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం చేజర్ల మండలం తిమ్మాయపాళెం, ఉలవపల్లి, పుట్టుపల్లి, ఓబులాయపల్లి, కొండలరాయుడుకండ్రిక, పాతపాడు గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలనుకోరారు. ఐదేళ్లలోప్రభుత్వంప్రజలకు చేసినమంచినివివరించారు. అనంతరం ప్రచార రథంపై నుండి ప్రజలనుద్దేసించి ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ అబద్దపు హామిలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్దమైన ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడును నమ్మవద్దని అన్నారు. సీయం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపు సాధ్యమవుతుందని వివరించారు. రానున్న ఎన్నికల్లో పొరపాటున టీడీపీకి ఓటేసి గెలిపిస్తే ప్రస్తుతం అమలులోని సంక్షేమ పథకాలన్నీ రద్దు అవుతాయన్నారు. గతంలో టీడీపీ పాలనలో జన్మభూమి కమిటిలు చేసిన అరాచకాల గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. వచ్చే ఐదేళ్లలో కూడా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో సీయం జగనన్న మెనిఫెస్టో విడుదల చేశారని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యతమిస్తూ పథకాలను విస్తరించారన్నారు. ఎన్నికల వేళ మాయమాటలు చెప్పే టీడీపీ నేతలను నమ్మవద్దని, ఇచ్చిన మాకు కట్టుబడి పనిచేసిన వైఎస్సార్సీపీకే అండగా నిలవాలని కోరారు. అందరూ బాగుండాలనే సీయం జగనన్న అనేకానేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ప్రతి వర్గంలోని రజలకు మేలు చేశారన్నారు. కుల మత రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయన పథకాలు అందించిన తీరు దేశానికే దర్శమన్నారు. అప్పట్లో టీడీపీ వారికే పథకాలు అందేవని, అప్పటి టీడీపీ పాలనకు, ఇప్పుడు వైఎస్సార్సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెం.1గా నిలిపేందుకు జగనన్న సంకల్పించారని, తప్పకుండా రానున్న ఐదేళ్ల కాలంలో సాకారం చేస్తారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కూడా మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు వేసి తమను గెలిపించి వైఎస్సార్సీపీకి భారీ విజయం అందించాలని కోరారు.

# అక్రమ బ్లాస్టింగులను మైనింగ్, రెవెన్యూ అధికారులు పట్టించుకోరా పుట్టగొడుగుల్ల వెలుస్తున్నా వెంచర్లు




మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అక్రమ బ్లాస్టింగ్లు అక్రమ మొరం రవాణా జరుగుతున్న అటువైపు కన్నీటి చూడని రెవెన్యూ, మైనింగ్ అధికారులు మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో అధికారుల అండదండలతో జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో వారి అక్రమ ఆగడాలు అధికారుల అండదండలతోనే కొనసాగుతూన్నాయి అని తెలిపారు విచ్చలవిడిగా అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకున్నా రాళ్లు గుట్టలను ప్లాట్లుగా విభజించి ప్లాట్లకు అడ్డుగా ఉన్న చెట్లను తీసివేసి ప్లాట్లుగా తీర్చిదిద్దడానికి అడ్డుగా ఉన్న గుట్టలను రాళ్ళను ఎలాంటి అనుమతి లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్నారు జరుగుతున్న అధికారులు మాత్రం తెలియనట్లు వ్యహరించడంలో అంతర్యం ఏమిటంటే ప్రజలు ప్రశ్నిస్తున్నారు బ్లాస్టింగ్ నిర్వహిస్తుంటే సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం ఎలాంటి అనుమతి లేకుండా మైనింగ్ పనులు నిర్వహించోద్దని ప్రభుత్వం ఒకవైపు కట్టడి చేస్తుంటే మనోహర బాద్ మండలం కళ్ళకల్ గ్రామంలో యదేచ్ఛగా అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు అడ్డం పెట్టుకొని బ్లాస్టింగ్ చేస్తూ మోరం మట్టి రవాణా చేస్తున్నారు మనోహరాబాద్ మండలంలో కల్లాకల్, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కూచారం, పారిశ్రామిక వాడలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్ఛగా బ్లాస్టింగులు నిర్వహిస్తున్నారు. కళ్ళకల్, స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వెళ్ళు దారిలో ప్రైవేటు వెంచర్ లో నెల రోజుల నుండి బ్లాస్టింగులు నిర్వహిస్తున్నారు. ఓ పక్క ప్రభుత్వం అవినీతి అక్రమాలకు ఎలాంటి తావు లేదని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని ప్రభుత్వం చెబుతున్న మైనింగ్ చేయొద్దంటుంటే మరోపక్క నాయకుల అండదండలతోనే అక్రమాలు చేస్తున్నారు రాళ్లగుట్టలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి వాటిలో అందమైన బ్రోచర్లతో ప్లాట్లు చేసి అమ్మకాలు జరుపుతున్నారు బ్రోచర్లను చూపి అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు రాళ్లగుట్టలను తొలగించి వాటిలో అందమైన రోడ్లతో ప్లాట్లుగా చేసి వాటిని మాయమాటలతో వినియోగదారులకు అమ్ముకుంటున్నారు. విచ్చలవిడిగా బ్లాస్టింగ్ నిర్వహిస్తుంటే అనువ-ంతులు ఇవ్వాల్సిన మైనింగ్ శాఖ పట్టించుకోకపోవడంతో అక్రమ బ్లాస్టింగ్లు ప్రభుత్య అధికారుల అండదండలతోనే యదేచ్ఛగా నిర్వహిస్తున్నారనీ స్థానిక అధికారుల మౌనం ఎలాంటి కేసులు చేయకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేస్తున్నారు అధికారుల అండదండలతోనే ముడుపులు తీసుకొని చేస్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి బ్లాస్టింగ్లపై అధికారులకు ఫిర్యాదు చేసిన వచ్చి చూసి వెళ్తున్నారు కానీ కేసును నమోదు చేసిన పాపను పోలేదని గ్రామస్థులు తెలిపారు మండల జిల్లా అధికారులు అక్రమ బ్లాస్టింగ్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు అక్రమ బ్లాస్టింగ్ లపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామ-స్తులు తెలిపారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి అక్రమ బ్లాస్టింగ్ నిర్వాహకులపై రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు అక్రమ బ్లాస్టింగ్ లపై అనుమతులు రియల్ ఎస్టేట్ సంబంధించిన వ్యక్తిని వివరాలు అడగగా తమకు సంబంధం లేదని వేరే వారికి డెవలప్మెంట్ కు ఇచ్చామని అదంతా వాళ్ళే చూసుకుంటారని తమ కంపెనీకి ఎలాంటి సంబంధం లేదని ప్రముఖ కంపెనీ కి చెందిన ప్రతినిధి భాస్కర్ రెడ్డి తెలిపారు

# వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ చెందిన రామ్ గోపాల్ కు ,సహాయ సహకారాలు.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)కిడ్నీ బాధితునికి ఆర్థిక సహ-ాయం, ప్రతి ఒక్కరు ఆర్థిక సాయం అందించాలి. వి.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్ డా, సురభి శ్రీధర్ ,గత ఐదు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ చెందిన రామ్ గోపాల్ కు , వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, 45వ డివిజన్ వెలుగు సామాజిక సంస్థ ఆర్గ-నైజర్, గడవేన సదానందం సునీత దంపతుల 25వ పెళ్లిరోజు సందర్భంగా. రామ్ గోపాల్ కు 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారందరూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఉపాధి లేక వారి కుటుంబం దిన స్థితిలో ఉంటుందని అన్నారు. కిడ్నీ బాధితులు నిరంతరం చావు బతుకులతో పోరాడుతు వారి జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాధితులకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయం అందించాలని కోరారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. తమ సంస్థ ఆర్గనైజర్ సదానందం సునీతల పెళ్లిరోజు సందర్భముగా తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యం అందించడం జరిగింది తెలిపారు . ప్రతి ఒక్కరు తమ కు సంబంధించిన వేడుకల రోజున సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, బండి సాయి కృష్ణ లక్ష్మీ ప్రసన్న మేడి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్లో బిజెపి ఓబిసి మోర్చా ఆత్మీయ సమ్మేళనము రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆర్కే గార్డెన్లో ఓబిసి మోర్చా రాష్ట్ర కోశాధికారి తాత రవికుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్ గౌడ్ గార్ల నిర్వహించిన బిజెపి -ఓబీసీ మోర్చా ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించిన పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గొమాస శ్రీనివాస్. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్. దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్, దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసీపేట శివాజీ గార్లు మాట్లాడుతూ,దేశంలో ఒక బీసీని ప్రధానమంత్రిని చేసింది బిజెపి పార్టీ. ఒక ఆదివాసి మహిళను రాష్ట్రపతిని చేసిన పార్టీ బిజెపి పార్టీ. ఒక దళితున్ని రాష్ట్రపతి చేసిన పార్టీ బిజెపి పార్టీ,బీసీలపై దొంగ ప్రేమను చూపించేది కాంగ్రెస్ పార్టీ. నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో భారతదేశం సుస్థిర దేశంగా చేరవేగంగా అభివృద్ధి చెందుతున్న త-రుణంలో మోడీ ని విమర్శించడానికి ఎలాంటి అంశం లేక బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లను తొలగిస్తుందని రాజ్యాంగాన్ని మారుస్తుందని విషప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ, పాటిస్తూ ఉన్న రిజర్వేషన్లను అలాగే ఉంచి అగ్రవర్ణాల్లో ఉన్నటువంటి పేదలకు కూడా సమాన అవకాశాలు లభించాలని 10% రిజర్వేషన్లు కల్పించిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిదని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి బిజెపి పార్టీని గెలిపించాలని, కమలం పువ్వు గుర్తుపై ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ప్రజలను కోరారు. ఓబిసి మోర్చా మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిడుగు కృష్ణ ముదిరాజ్.

# పాడేరులో బిజెపి ఎన్నికల ప్రచారం



చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : చేజర్ల మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చేజర్ల మండలంలోని పాడేరు మరియు చీర్ల వారి కండ్రిక గ్రామాలలో ఎన్ డి ఏ అభ్యర్థుల ప్రచారంలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సైకిల్ గుర్తుల మీద ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య కుంకు బాలయ్య నాయుడు వెంకట్రామానాయుడు ఓర్సు పెంచలయ్య సన్నపురెడ్డి మోహన్ రెడ్డి లాలి వెంకటయ్య దాసరి హజరత్తయ్య పాడారు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉదయగిరి మండలం లో వైసీపీకి భారీ షాక్.

**గంగుల వారి చెరువుపల్లి, నేలటూరు గ్రామాల నుండి 200 కుటుంబాలు టిడిపిలో చేరిక.**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న ఆధ్వర్యంలో గంగుల వారి చెరువు పల్లి గ్రామ సీనియర్ నాయకులు అనంతశెట్టి ఏడుకొండలు, సర్పంచ్ బి బాల కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ పాపిశెట్టి సుబ్బరాయుడు సారథ్యంలో గంగుల వారి చెరువు పల్లి గ్రామానికి చెందిన 150 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. అదేవిధంగా నేలటూరు పెండ్యాల లక్ష్మీనారాయణ ఆయన అనుచరులు 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ వింజమూరు మండల కేంద్రంలోని ప్రధాన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం కండువాలు కప్పి సాధారంగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీమంతులైన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నాయకత్వాన్ని బలపరిచేందుకు వైసిపి వీడి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. గత 40 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని రెండు పర్యాయాలు తెలుగుదేశం



హయాం లోనే ఉదయగిరి అభివృద్ధి జరిగిందని అందుచేత తెలుగుదేశం పార్టీ వస్తేనే ఉదయగిరి అభివృద్ధి చెందుతుందని వారిని బలపరిచేందుకు పార్టీలో చేరినట్లు తెలిపారు.

# ఆశీర్వదించండి మీ సేవకుడిగా నీకు సేవలు అందిస్తా

**ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి ఆనం వెల్లడి.**

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల మైన ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనసభ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని ఆశీర్వదించండి నీ సేవకుడిగా అభివృద్ధి చేసి చూపిస్తామని టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు మర్రిపాడు మండలం పొంగూరు పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలలో ఆత్మకూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పంచాయతీ పరిధిలోని పొంగూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆనం స్థానిక మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అందరితో కారాచలనం చేస్తూ గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను ఎన్నికల ప్రచారంలో ఆనం రామనారాయణ రెడ్డి అభ్యరించారు. ఈ ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుంచి మేకపాటి కుటుంబ మండలానికి ఎం చేసిందని అన్నారు. అభివృద్ధి చేయడం వాళ్లకు చేతకాదని మండలంలో ఎన్నో పనులు పెండింగ్ లో ఉంటే వాటిని పూర్తి చేయకపోగా మండలన్ని అభివృద్ధి కి ఆమడదురంలో పెట్టారన్నారు.. 10 సంవత్సరాల క్రితం పొంగూరులో మొదలపెట్టిన హై లెవెల్ కెనాల్ పనులను పట్టించుకున్న దాఖలు లేవని సోమశిల జలాలతో మర్రిపాడు మండల సస్యశ్యామలం చేయాలన్న కోరిక మేకపాటి కుటుంబానికి లేదని విమర్శలు చేశారు. అనంతరం పల్లిపాడు కేతిగుంట గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జిల్లా మాజీ ఎంపీ పానబాక లక్ష్మి పాల్గొని ఆనంతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది పానబాక లక్ష్మి మాట్లాడుతూ ఆనం రామనారాయణ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ గ్రామాలలో కనిపిస్తున్నాయని 10 సంవత్సరాలుగా మేకపాటి కుటుంబికులు మంత్రిగా ఎమ్మెల్యే గా ఉండి అభివృద్ధి మరచి మండలానికి సరైన సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారు. మా మర్రిపాడు అంటూ మండలవాసులకు మాటలు చెప్పడం మేకపాటి వాళ్ళకే చెల్లుబాటు అయిందని అన్నారు... నందవరం ఉదయగిరి తారు రోడ్డు నిర్మాణం నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు పూర్తి చేయడం జరిగిందని ఇప్పుడు ఈ రోడ్డు దుస్థిది గుంతలు మాయం కాగా 10సంవత్సరాలుగా అధికారంలో ఉండి పలు పదవులు అనుభవించి పట్టించుకున్న పాపాన లేదని విమర్శలు చేశారు.తెలుగుదేశం దేశం పార్టీ ప్రజలకోసం సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశ పెట్టిందని చంద్రబాబు అనుభవం రాష్టానికి ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మన దాటి శ్రీనివాసులు నాయుడు కోనంకి శ్రీనివాసులు నాయుడు గుర్రం తిరుపాలు శాఖమూరి నారాయణ ఆరికట్ల జనార్ధన్ ఊరి బిందు పెంచల్ రెడ్డి నాగేళ్ల వెంకటేశ్వర్లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



# ఉదయగిరి అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ ఉపసంహారణ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థి విజయం కృష్ణప్రియ ఆమె దాఖలు చేసిన నామినేషన్ను సంబంధించినట్లు ఉదయగిరి అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు ఆమె ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రంలో పత్రాలను ఉపసంహరించుకున్నారు ఉపసంహరణకు గల కారణాలు తెలియలేదు

# రాజగోపాల్ రెడ్డి ని గెలిపించండి తాజుద్దీన్



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :రానున్న ఎన్నికల్లో వైసిపి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి గోపాల్ రెడ్డి ని గెలిపించాలని జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ గాజులు తాసిద్దీన్ కోరారు ఉదయగిరి పట్టణంలోని షబ్బీర్ కాలనీ దిలాబ్ బావి వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఐదేళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకు కరపత్రాలు అందజేశారు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల గెలిస్తే నవరత్నాలతో పాటు ఇప్పుడు ఇచ్చిన మేనిఫెస్టోలో అందరికీ సంతృప్తి పరుస్తున్న అని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# వైయస్ఆర్సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం

**వైసీపీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలిపించాలని కోరుతూ గడప గడప ప్రచారం**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పరిధిలోని కొండాయిపాలెం పంచాయతీ, లో గల కొండాయపాలెం మరియు వెంకట్రావుపల్లి గ్రామాలలో ఉదయగిరి మండల వైస్సార్సీపీ కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి మరియు మాజీ జడ్పిటీసీ శ్రీనివాసులు రెడ్డి మన్నెం వెంకటమ్మ ఆధ్వర్యంలో గడప గడప ప్రచారం జోరు అందుకుంది.. ఇందులో నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు.. ఈ ప్రచారం లో ముఖ్య నాయకులు కరెంటు ఓబుల్రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, మన్నేటి చిన్న బాల రెడ్డి, చింతలచెరువు మాల్యాద్రి, పొంగూరు



మురళ సురేంద్ర చెన్న కృష్ణయ్య శ్రీనివాసులు రమణయ్య షరీఫ్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ఉదయగిరి టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు రామారావుకు అరుదైన గౌరవం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నెల్లూరు పార్లమెంటు న్యాయవాదుల సమావేశంలో ఉదయగిరి టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు సంధి రెడ్డి రామారావుకు అరుదైన గౌరవం దక్కింది. ఆదివారం నెల్లూరు జిపిఆర్ గ్రాండ్ హెూటల్ లో నెల్లూరు జిల్లా న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర లీగల్ సెల్ సెక్రెటరీ హరి నారాయణ జిల్లా అధ్యక్షులు రియాజ్ సంధి రెడ్డి రామారావు చేసిన సేవలను గుర్తించి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా పతి సమస్యని క్షుణ్ణంగా పరిశీలించి కోర్టు ద్వారా న్యాయం జరిగే వరకూ పోరాడుతున్న వ్యక్తి రామారావు అన్నారు అలాంటి వ్యక్తికి తమ చేతుల మీదగా సన్మానం చేయడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు





అధిరోహించాలని పలువురు జిల్లా ప్రముఖ టిడిపి నేతలు ముందు సంధి రెడ్డి రామారావు సేవలను పొగడ్తలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర , కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఇతర నేతలు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మీ అందరి అండ నా బలం - రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

## యువనాయకత్వంలో దొంతాలి మరింత అభివృద్ధి - రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ఎంతో నమ్మిన ఒకరు తన స్వార్థాన్ని చూసుకొని నమ్మకద్రోహం చేసి వెళ్లిపోవడం చాలా బాధాకరమని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకరిద్దరు స్వార్థపరులు వెళ్ళినంత మాత్రాన వచ్చే నష్టమేమీ లేదని... ప్రజలందరి అండ నాకు కొండంత బలమని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు వారి స్వప్రయోజనం కోసం అనేక పనులు మన దగ్గర చేయించుకొని రాత్రికి రాత్రి వెన్నుపోటు పొడిచి వెళ్లిన వారికి తగిన గుణపాఠం చెప్పే విధంగా దొంతాలి గ్రామంలోని యువనాయకత్వంతో సమిష్టిగా కలిసి పనిచేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన శక్తిగా నిలబెట్టాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వార్ధపరులు పోయినంతమాత్రాన దొంతాలి గ్రామం అంతా తనకు అండగా నిలబడిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఈ గ్రామంలో ఇప్పటివరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందని, ఎన్నికల కోడ్ కారణంగా మిగిలిపోయిన అభివృద్ధి పనులతోపాటుగా ఇంకా దొంతలి గ్రామానికి ఏ అభివృద్ధి కార్యక్రమం అవసరం ఉందో తెలుసుకొని కచ్చితంగా ఎన్నికల అనంతరం తొలి ప్రయత్నంగా పూర్తి చేస్తానని సోమవారం దొంతాలి గ్రామ పంచాయతీలోని దొంతాలి, నాంచారమ్మ గిరిజన కాలనీ తదితర ప్రాంతాలలో నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి దొంతాలి గ్రామ పంచాయతీ మజార వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజలు, నాంచారమ్మ గిరిజన కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా ముందుగా వచ్చి ఘనస్వాగతం పలికారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా తమ అభిమాన నాయకులు ప్రజా సేవకులు నిరంతరం అభివృద్ధిని ఆకాంక్షించే వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలు ఉద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎటువంటి అవినీతి లేకుండా నేరుగా బటన్ నొక్కి అందించిన సంక్షేమ పథకాల ప్రయోజనం ప్రతి గడపకు చేరిందన్నారు. ఈ ప్రాంతంలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే అది తాను ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న సమయంలోనే అని ఆ విషయాన్ని స్థానిక ప్రజలు ఒకసారి గుర్తు చేసుకొని రానున్న ఎన్నికల్లో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా విజయసాయి రెడ్డిని బలపరిచి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని స్థానిక ప్రజలకు వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మే-యర్ పొట్లూరి స్రవంతి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, రాష్ట్ర సేవ దళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, దొంతాలి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు చండి సురేష్, చండి శేఖర్, చండి శీనయ్య, బెల్లంకొండ రమణయ్య, కోడూరు అచ్చయ్య, నిడిగుంట వెంకట రమణయ్య, నిడిగుంట భాస్కర్, పుల్లయ్య, బెల్లంకొండ వెంకయ్య, నియోజకవర్గం పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రామ ప్రసాద్ రెడ్డి, రాచర్ల రవి కుమార్ యాదవ్, నాయకులు పొట్లూరు జయవర్ధన్, పాతపాటి ప్రభాకర్, దొంతాలి నాంచారమ్మ గిరిజకాలనీల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# కుర్రపల్లి కాశి నాయన ఆశ్రమం వద్ద ఎన్నికల ప్రచారం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని కుర్రపల్లి కాశినాయన ఆశ్రమం వద్ద వైసీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ పలువురికి కరపత్రాలు పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయాలు వ్యవస్థ ద్వారా జగన్ నెరవేర్చారన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి వద్దకే పింఛన్ అందిస్తాం సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ సి గంగా ప్రసాద్



సూళ్లూరుపేట అర్బన్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం, సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో మే నెల ఒకటవ తారీఖున పింఛన్ బట్వాడా చేయడానికి ప్రభుత్వం వారు కొన్ని సూచనలు జారీ చేయడం జరిగింది ఇందులో భాగంగా వృద్ధాప్యం వలన మంచానికే పరిమితమైన దివ్యాంగులు, డయాలసిస్, తలసేమియా, పింఛనుదారులు మొత్తము. 890 మందికి సచివాలయం సిబ్బంది ద్వారా మే నెల ఒకటో తారీకున నుండి ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని మిగిలిన,2763 మంది పింఛన్దారులకు. వారి యొక్క ఆధార్ నెంబర్ కి అనుసంధానం అయిన. ఖాతాకు జమ చేయడం జరుగుతుంది. అనిసూళ్లూరుపేట పురపాలక సంఘము కమీషనర్ శ్రీ గంగా ప్రసాద్ తెలియజేసినారు పై విషయాన్ని అందరూ గమనించి పించిన్దారులందరూ సచివాలయం వద్దకు ఎవరు వెళ్లరాదని ఒకవేళ పించిందారుబ్యాంకు ఖాతాకు పించను నగదు జమ కాని ఎడల సంబంధిత సచివాలయ సిబ్బంది రెండు మూడు తేదీలలో మీ ఇంటి వద్దకే వచ్చి నగదు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది.

# వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ చెందిన రామ్ గోపాల్ కు ,సహాయ సహకారాలు.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం, ప్రతి ఒక్కరు ఆర్థిక సాయం అందించాలి. వి.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్ డా, సురభి శ్రీధర్ ,గత ఐదు సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ చెందిన రామ్ గోపాల్ కు , వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, 45వ డివిజన్ వెలుగు సామాజిక సంస్థ ఆర్గనైజర్, గడవేన సదానందం సునీత దంపతుల 25వ పెళ్లిరోజు సందర్భంగా. రామ్ గోపాల్ కు 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారందరూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఉపాధి లేక వారి కుటుంబం దిన స్థితిలో ఉంటుందని అన్నారు. కిడ్నీ బాధితులు నిరంతరం చావు బతుకులతో పోరాడుతు వారి జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాధితులకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయం అందించాలని కోరారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. తమ సంస్థ ఆర్గనైజర్ సదానందం సునీతల పెళ్లిరోజు సందర్భముగా తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యం అందించడం జరిగింది తెలిపారు . ప్రతి ఒక్కరు తమ కు సంబంధించిన వేడుకల రోజున సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, బండి సాయి కృష్ణ లక్ష్మీ ప్రసన్న మేడి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీలో నిలిచిన 9 మంది అభ్యర్థులు: నామినేషన్ వేసినది మొత్తము 31 మంది కాగా చివరికి నిలిచినది 9 మంది

సూళ్లూరుపేట అర్బన్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం సోమవారం సులూరుపేట తాసిల్దార్ ఆఫీస్ లో సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్ చంద్ర ముని, ఒక ప్రకటనలో తెలిపినారు. సులూరుపేట నియోజకవర్గంలో నామినేషన్లు ఉపసంహరణ ఘటం ముగి శా క చివరికి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్నటువంటి అభ్యర్థులు జాబితాని విడుదల



చేయడం జరిగింది సూళ్లూరుపేట నియోజకవర్గం గాను మొత్తము 31 మంది అభ్యర్థులు నామినేషన్లు చేయగా అందులో నామినేషన్లు పరిశీలన ప్రక్రియ ముగిసి చివరికి పోటీలో నిలబడినటువంటి అభ్యర్థులు 9 మంది మిగిలార. వీరిలో చివరి వరకు పోరాడి విజయం సాధించేది ఎవరన్న విషయం జూన్ నెల నాలుగో తేదీ వరకు వేచి చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. బరిలో నిలిచి గెలిచేది వేచి చూద్దాం. పోటీలో ఉన్న అభ్యర్థులు: 1.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి,కిలివేటి సంజీవయ్య.2 భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నుండి చందనమూడి శివ.3 .బహుజన సమాజ్ పార్టీ నుండి తప్పని రమణయ్య.4. తెలుగుదేశం పార్టీ నుండి నెలవల విజయశ్రీ.5. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుండి కందటి రజనీకాంత్.6. సమాజ్వాది పార్టీ నుండి బిగువు శ్రీనివాసులు, పోటీలో ఉండగ, స్వతంత్ర అభ్యర్థులుగా, మరో ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు1. విడి గుంట అరుణ2. బురకాల లీల మోహన్3. తీయండి రాఘవులు అనే ముగ్గురు అభ్యర్థులు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉండగా. చివరికి సులూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం 9 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలిపిద్దాం

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకు మద్దతుగా బద్ధం పరశురాం రెడ్డి ఆధ్వర్యంలో ఈస్ట్ కాకతీయ నగర్ పలు కాలనీలలో ఇంటింటికి ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి స-తీమణి రాగిడి రజిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వినాయక నగర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రిని కలిసిన రఘురాం రెడ్డి



ఖమ్మం , వాస్తవ తెలంగాణ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం కలిశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి ఖమ్మంలోని భట్టి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి.. శాలువా కప్పారు. ఈ సందర్భంగా భట్టి..రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి..ప్రచార సరళిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ తదితరులు

# ఐఐటీలో చదివిన ఉద్యోగాలు కరువేనా




సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ఐఐటీలో చదివిన మంచి ఉద్యోగం సాధించాలని ప్రతి విద్యార్థి కల టెన్త్ పాసైన విద్యార్థులకు కానీ, ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులకు కానీ ఫస్ట్ ఛాయస్ గా నిలిచేది ఐఐటి. అలాంటి ఐఐటీలో చదివిన విద్యార్థులకు కూడా ప్లేస్మెంట్స్ రాకపోవడం అనేది ఆందోళన కలిగించే విషయం. ఐఐటి చేస్తే అప్పట్లో రూ. 10 లక్షల ప్యాకేజీ తక్కువ ఉండేది కాదు. కానీ ఈ మధ్యకాలంలో ఐఐటి ఆదరణ తగ్గిందని చెప్పుకోవచ్చు ఈ కాలంలో కేవలం మూడు నాలుగు లక్షల ప్యాకేజీ తో ఉద్యోగం చేస్తున్నవారు ఉన్నారు. అసలు ఎందుకు ఇలా జరుగుతుంది అసలు దీనికి కారణం ఏంటి అనే విషయానికి వస్తే. విద్యార్థులు ఏమి చేయాలి అనే ఆందోళన ఉన్నారు ఇలాంటి అప్పుడు ఏ చదువు చదవాలో అర్థం కాక విద్యార్థులలో ఆందోళన వ్యక్తం అవుతుంది ఇలాంటి ఐఐటి ఉద్యోగాలకి భద్రత లేనప్పుడు మరి ఎలాంటి ఉద్యోగాలు చేస్తే బాగుంటుంది అనేది విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఇచ్చే క్యూస్ రాకింగ్ లో బాంబే ఐఐటి 149వ ర్యాంకులో ఉంది. అయితే బాంబే ఐటిఐ లో ఫస్ట్ మెయిన్స్ రాని వారు 36% ఐఐటి మద్రాసులో 32.6% కాన్పూర్ ఐఐటిలో 35% మందికి ప్లేస్మెంట్ రావడం లేదు ఆర్టిపిసిఎల్ ఇంటలిజెన్స్ మటవార్స్ లాంటి కోర్సులకు మనకు వెళ్లవలసిన అవ-సరం ఉంది కావున ఐఐటి జాబ్స్ తగ్గడానికి ఇది కూడా ఒక కారణమని చెప్పుకోవచ్చు ప్రపంచవ్యాప్తంగా పెరగడం ఆర్థిక వ్యవస్థ తగ్గడం కూడా కారణాలే అని చెప్పుకో.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ

**-కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేస్తే నిండముంచారు.**
**-దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.**

నర్సాపూర్,వాస్తవ తెలంగాణ // టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రోజురోజుకు దూసుకెళ్తుంది గ్రామ గ్రామాన తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీ గెలిపించాలని ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాడు నర్సాపూర్ మండల మండల పరిధిలోని తుజాల్పూర్, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి, లింగాపూర్, అచ్చంపేట,నారాయణపూర్ తదితర గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నిర్వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదంటూ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. కెసిఆర్ పాలనలోనే తెలంగాణ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు బిజెపి పార్టీ మతం పేరుతో ప్రచారం చేస్తుందని చెప్పారు . కాంగ్రెస్ మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే ప్రజలకు మాయమాటలు



చెప్తున్నారని అన్నారు. ప్రజల పక్షాన ఉండి పోరాటం చేసే బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, ఎంపీపీ వైస్ చైర్మన్ నర్సింగరావు, నాయకులు సత్యం గౌడ్, మన్సూర్, శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సురేష్ గౌడ్, జీవన్ రెడ్డి, షేక్ హుస్సేన్, కర్ణాకర్, సేనాపతి, జీవన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేడు ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :మెదక్ పార్లమెంట్ పరిధిలో రేపు ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన చూడండి ఉమ్మడి జిల్లా మెదక్ జిల్లాలోని అల్లాదుర్గం శివారులోని సిల్వర్ గ్రామం వద్ద నిర్వహించే సభలో ఆయన పాల్గొననున్నారు. మెదక్ స్థానం నుంచి ఈ ఎన్నికలలో బిజెపి తరపున రఘునందన్ రావు, జయ రాబాద్ లోకసభ నుంచి బీవీ పటేల్ పోటీ చేస్తున్నారు. అందుకని ఉమ్మడి జిల్లా మధ్యలో రెండు స్థానాలు కైవసం చేసుకోవాలని బిజెపి కృతనిజంతో ఉందని వారు తెలిపారు.

# వెంకట్రాంరెడ్డికి భారీ విజయం ఖాయం

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :తూప్రాన్ పట్టణంలోనీ స్థానిక మహంకాళి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు మెదక్ ఎంపీ వెంకట్రామిరెడ్డి ని భారీ మెజార్టీ గెలిపిస్తామని అమ్మవారి సాక్షిగా పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు ఎండి యాసిన్, బాయికాడి అంజి, చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్, గణేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజ్, బిక్షపతి, రమేష్ చారి, శివశంకర్, సిద్ధిరాంరెడ్డి, భాను, కాశీనాథ్, తదితరులుపాల్గొన్నారు.




# సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ : నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో 29 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, మరియు 25 స్టాటిక్ సర్వేలెన్స్ బృందాల ఏర్పాటు: రాచకొండ సీపీ తరుణ్ జోషి ఐపీఎస్ ఎన్నికల నిబంధనల మీద రాచకొండ ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ టీం, రెవెన్యూ అధికారులు మరియు ఇతర సిబ్బంది పనితీరును సమీక్షించిన కమిషనర్ మరో రెండు వారాల్లో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమ విధుల్లో భాగంగా



ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ టీం సభ్యులు కేసుల నమోదులో, ఎన్నికల అమలుతీరులో తీసుకోవలసిన చట్టపరమైన జాగ్రత్తలు, చేయవలసిన పనులు, మరియు చేయకూడని పనుల గురించి ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్ గారు నేరడ్మెట్ సీపీ ఆఫీసులో వీడియో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్నికల ప్రక్రియలో జరిగే వాహన తనిఖీల్లో భాగంగా తీసుకోవలసిన చట్టపరమైన జాగ్రత్తలు మరియు వివిధ నేరాల మీద నమోదు చేయవలసిన కేసులకు సంబంధించిన విధనాల మీద సిబ్బంది అవగాహనను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణలో భాగంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో 29 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, మరియు 25 స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ టీం లు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, సిబ్బంది తమకు కేటాయించిన విధులను అలసత్వం లేకుండా నిర్వర్తించాలని ఆదేశించారు. సి- విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను రిటర్నింగ్ అధికారికి పంపించాలని, పరిష్కారానికి వంద నిమిషాల సమయం మాత్రమే ఉంటుందని గుర్తు చేశారు. అన్నిరకాల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు, రాజకీయ పార్టీల ర్యాలీలు, బహిరంగ సభలు లేదా వారు చేసే ఇతర ప్రధాన ఖర్చులను వీడియో సర్వైలెన్స్ టీమ్ సహాయంతో వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. వీడియో సర్వేలెన్స్ బృందాలు కూడా విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, వారు అందుబాటులో లేని సమయంలో సిబ్బంది తమ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లను ఉపయోగించి కూడా వీడియోలు రికార్డు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం పంపిణీ, లంచం లేదా సంఘ వ్యతిరేక శక్తుల కదలికలు లేదా ఆయుధాలు మరియు ప్రేలుడు పదార్థాల తరలింపు వంటి ఫిర్యాదులు వచ్చినప్పుడు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు వెంటనే నేరస్థలానికి చేరుకోవాలని ఆదేశించారు. ఏదైనా నేరం జరుగుతున్నట్టు వచ్చే ఫిర్యాదు జరిగే చోటికి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు త్వరగా చేరుకోలేని పక్షంలో తక్షణమే స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్ కు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీలు మరియు ఇతర విధుల్లో ప్రజలతో దురుసుగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. తమ రోజు వారీ పనితీరును ప్రతి రోజూ సంబంధిత ఉన్నతాధికారికి పంపించాలని ఆదేశించారు. వాహనాల తనిఖీ సమయంలో మహిళా సిబ్బంది మా-త్రమే మహిళలను తనిఖీ చేయాలని, వాహనాల తనిఖీలో భాగంగా ఆర్టీసీ బస్సులను కూడా తనిఖీ చేయాలని, కార్లు, బైకులు, ప్రైవేటు ప్రయాణికుల బస్సులు, ఇతర వాహనాలను అన్నిటినీ తనిఖీ చేయాలని, నిబంధనలు పాటించని వారి మీద సరైన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదులో మరియు విచారణలో ఎటువంటి అలసత్వం, పక్షపాతం ప్రదర్శించకూడదని కమిషనర్ హెచ్చరించారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారి సమక్షంలో సీజ్ చేయాలని సూచించారు. యాభై వేల పరిమితికి మించి తరలిస్తున్న అక్రమ నగదును ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసి, సదరు వ్యక్తుల వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఉద్దేశంతో తరలిస్తున్న పదివేల రూపాయల పరిమితికి మించిన బహుమతులు, చీరలు, క్రికెట్ కిట్ల వంటి ఆట వస్తువులను ఇతర నిషేధిత వస్తువులను సీజ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికలు పూ-ర్తయ్యే వరకు సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉ-ంటామని, విధుల్లో అలసత్వం ప్రదర్శించే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాటిల్ సంగ్రామ్ సింగ్ గణపత్రావ్ ఐపిఎస్, ఎలక్షన్ సెల్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసిపి నరేందర్ గౌడ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సాగు బాగు పథకాన్ని పరిశీలించిన బృందం

కూసుమంచి వాస్తవ తెలంగాణ:ఈ రోజు కూసుమంచి రైతు వేదికలో సాగు బాగు ప్రాజెక్టును పరిశీలించి రైతులతో చర్చించడానికి ఖమ్మం జిల్లా కి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మరియు బృందం విచ్చేసారు. డిజిటల్ గ్రీన్ అనే సంస్థ వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ వారి సహకారంతో ఖమ్మం జిల్లాలో 2022 నుంచి సాగుబాగు ప్రాజెక్ట్ ని అమలు చేస్తున్నారు . ఈ ప్రాజెక్టులో భాగంగా రైతులకు భూసార పరీక్షలు చేయించడం మరియు మిర్చి నాణ్యతను పరీక్ష చేయడం వాట్సప్ బేస్ చేసుకుని రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం కల్లాల దగ్గరకే వచ్చి మిర్చి కొనడం లేదా బయ్యర్స్ ని సెల్లర్స్ ని ఒక ఒక ప్లాట్ ఫామ్ లో కలపడం ఇలాంటి కార్యక్రమాలు ఈ ప్రాజెక్టులో భాగంగా జరుగుతున్నాయి. నుంచి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారు రైతులతో సంభాషించి ఈ ప్రాజెక్టు ఏ విధంగా వాళ్లకు ఉపయోగపడిందో మరియు వారు ఏ అంశాలలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ఏ అంశాలు ఇంకా మెరుగుపరిస్తే బాగుంటుందో రైతులతో చర్చించారు. మిర్చి పంటపై నేల తయారీ నుంచి కోత కోసే వరకు రూపొందించిన వీడియోలన్నీ గ్రామాల్లో రైతులకి పీకో ప్రొజెక్టర్ సహాయంతో చూపిస్తున్నారు మరియు మిర్చి నాణ్యత యంత్రాన్ని ప్రత్యక్షంగా చూశారు. టెక్నాలజీతో పని చేస్తున్న మిర్చి నాణ్యత యంత్రాన్ని మరియు రైతుల రైతుల సంభాషణలను విన్న తర్వాత వారు చాలా సంతోషించి ఈ ప్రాజెక్ట్ రైతులకు ఎంతగా ఉ



పయోగపడుతుందో తెలుసుకున్నామని ఈ ప్రాజెక్టుని రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని తెలియజేశారు. శ్రీ కుమార్ తారాచంద్ ,డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రదీప్ కుమార్ హజారి స్పెషల్ సెక్రటరీ కం అడ్వైజర్ , అభినవ్ మిశ్రా ఓ ఎస్ డి,లు రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ఏ నిర్మలా ,జిల్లా ఉద్యానాధికారి రమణ, ఏడి ఏ విజయ్ చంద్ర మూడు మండలాల ఏవోలు, ఉద్యానాధికారి ,ఏఈవోలు మరియు డిజిటల్ గ్రీన్ నుండి యశోద, జ్యోతి సిఆర్పిలు మరియు కూసుమంచి,ఖమ్మం రురల్ ,తిరుమలయపాలెం మండలాల రైతులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఆయంలోనే సంగారెడ్డి అభివృద్ధి నీలం మధు.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలోని సంగారెడ్డి అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు అన్నారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మల రెడ్డి తో కలిసి సంగారెడ్డి లోని ధారావాకర్స్ క్లబ్, కలెక్టరేట్ వెనకాల పార్కులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే సంగారెడ్డి అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిది కలెక్టర్




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్ర ఆయుధం లాంటిదని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ సిటిజెన్లు, ట్రాన్స్ జెండర్లు వికలాంగులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన సమావేశం సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిడబ్ల్యుడి ఓట లా కోసం సాక్ష్యం అనే యాప్ ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు ఈ సమావేశంలో అదనం కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులు పాల్గొన్నారు. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగంలోని ఒక అంశమ నీ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం ఓటు హక్కు ప్రతి మనిషికి వజ్రాయుధం లాంటిదని ఆమె తెలిపారు.

# గడపగడపకు బిజెపి ప్రచారం

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో బిజెపి నాయకులు ఆదివారం వివిధ బూత్ లలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉదయ్ కుమార్, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.





# జేపీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వైద్య సిబ్బంది ఉచిత పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని సద్వినియం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028